క్లుప్తంగా

కొత్త స్ట్రీట్‌లైట్ల ఏర్పాటు పనులు ప్రారంభం



జేసీబీతో డివైడర్లలో తవ్వుతున్న సిబ్బంది

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో భారీగా స్ట్రీట్‌లైట్ల ఏర్పాటుకు మంగళవారం నుంచి పనులు మొదలయ్యాయి. ఇటీవల టీయూఎఫ్‌డీసీ రూ.100 కోట్ల నిధులకు శంకుస్థాపనలు చేపట్టగా, ఈ నిధుల నుంచి తొలివిడతలో రూ.5కోట్ల నిధులతో స్ట్రీట్‌లైట్లు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ ఎదుట ప్రధాన రహదారిపై డివైడర్లలో స్ట్రీట్‌లైట్ల స్తంభాలు వేయడానికి పనులు ప్రారంభించారు.

మురళీధరీయం పుస్తకం ఆవిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న బాశెట్టి లక్ష్మణ్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి మురళీధర్‌శర్మ ప్రచురించిన మురళీధరీయం పుస్తకాన్ని ఆలయంలో మంగళవారం బాశెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బాశెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా ధార్మిక, ఆధ్యాత్మిక సేవాతో ప్రచురితమైన మురళీధరీయం ప్రతీఒక్కరు చదవాల్సిన పుస్తకం అన్నారు. మేడిశెట్టి గోపాల్, కుమార్, సోమారపు లావణ్యఅరుణ్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు లింగమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి



మంత్రికి విన్నవిస్తున్న రిటైర్డ్ వీఆర్‌ఏలు

సుల్తానాబాద్: గత ప్రభుత్వం తెచ్చిన జీవోతో వీఆర్‌ఏలకు నష్టం జరిగిందని, ప్రజా ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని రిటైర్డ్ వీఆర్‌ఏలు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి విన్నవించారు. దుబ్బయ్య, నవీన్, రాజన్న, రాజలింగం, తిరుపతి, ఆశన్న, భూమన్న, రాజయ్య, ఎల్లయ్య ఉన్నారు.

నియామకం



కందుల సదాశివు

ఓదెల: మండలంలోని కనగర్తికి చెందిన కాంగ్రెస్ నాయకుడె కందుల సదాశివును ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మంగళవారం ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఉద్యమకారుడు గుండేటి ఐలయ్యయాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హనుమాన్‌నగర్‌లో పేదలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే స్థానిక ఓల్డ్ అశోక థియేటర్ లేబర్ అడ్డా వద్ద కూలీలకు ఉచితంగా అల్పాహారం అందించారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కె.రాజేందర్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ బంక రామస్వామి, సెక్రటరీ పి.గోవర్ధన్‌రెడ్డి, గుండా వీరేశం, తానిపర్తి గోపాల్‌రావు, సుధాకర్ పాల్గొన్నారు.

గుంత పూడ్చివేత

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామ కూడలి వద్ద ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతను మంగళవారం పూడ్చివేశారు. నిత్యం వాహనాల రాకపోకలతో బీజీగా ఉండే ఈ రహదారిపై జయ్యారం క్రషర్ల నుంచి వచ్చే ఓవర్‌లోడ్ లారీల కారణంగా పెద్ద గుంత పడింది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాలపాలవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోకపోవంతో గ్రామానికి చెందిన వేల్పుల రాజ్‌కుమార్ స్పందించారు. తన సొంతఖర్చులతో ట్రాక్టర్ ద్వారా మట్టి తీసుకొచ్చి గుంత పూడ్చివేయించారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు

సుల్తానాబాద్‌రూరల్: వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. పట్టణంతో పాటు మండలంలో నిమజ్జనం చేసే చెరువులు, కుంటలను మంగళవారం ఎస్సై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో ఎలాంటి అపశృతి జరగకుండా ముందస్తుగానే సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించండి

• కలెక్టర్ కోయ శ్రీహర్ష

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటించారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.100 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు, అమృత్ 2.0 కింద చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలో ప్రారంభమైన సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అమృత్ 2.0 కింద శంకుస్థాపన జరిగిన పనులను త్వరితగతిన క్షేత్రస్థాయిలో



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

ప్రారంభించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని, చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుకు గల అవకాశాలపై చర్చించిన కలెక్టర్, దీనిపై నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్, మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

డీ అడిక్షన్ సెంటర్ వినియోగించాలి

గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(జీజీహెచ్)ను మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. ఆస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. సెంటర్‌లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దీన్ని అవసరమైన వారు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిమ్స్ మెడికల్ ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్ తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు, నైవేద్యాలు, అన్నదానం



ధర్మారం: పూజల్లో పాల్గొన్న కొప్పుల ఈశ్వర్



సుల్తానాబాద్: మంగళహారతులతో మహిళలు





ఓదెల: లంబాడితండాలో అన్నదానం



రామగుండం: దీపోత్సవ సంబరాలు

యైటింక్లయిన్‌కాలనీ: 51రకాల నైవేద్యాలు

ఎలిగేడు: మండలంలోని గ్రామాల్లో మంగళవారం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణపతి మండపంలో దీపోత్సవం

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో గణపతి మండపం ఎదుట మంగళవారం దీపోత్సవం వైభవంగా నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: గణపతికి ప్రీతికరమైన గరకమాలతో స్వామివారిని అలంకరించి అభిషేకం చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఇంద్రనగర్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల పరిధిలో నెలకొల్పిన గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ పరిధిలోని న్యూమారేడుపాక రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి భక్తులు 51రకాల నైవేద్యాలు సమర్పించారు.

ధర్మారం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాథులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కంపెనీలోని సివిల్ విభాగంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఓదెల: మండలంలోని లంబాడితండాలో గణేశ్ మండపం వద్ద మాజీ ఉపసర్పంచ్, నిర్వాహకులు గుగులోతు నిమ్మనాయక్ రాజమ్మ దంపతులు మంగళవారం అన్నదానం చేశారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆర్య వైశ్య భవన్‌లో మహిళలు స్వామివారికి 81 మంగళ హారతులతో నివేదన జరిపారు.

బదిలీ టీచర్లను రిలీవ్ చేయాలి



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

ముత్తారం: సాధారణ బదిలీలో భాగంగా బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని టీపీయూసీ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్‌రెడ్డి కోరారు. మండలంలోని లక్కారం, ఓడేడ్ పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించి ఆ సంఘం సభ్యత్వం నమోదు చేశారు. సంఘం మండల అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో ఆటో డ్రైవర్లకు, ప్రజలకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు శ్రవణ్ కుమార్, వేణుగోపాల్ మాట్లాడుతూ ఒక్కరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు అందించవచ్చన్నారు. 'నేత్రదానం చేయండి – మరో ఇద్దరికి కంటి చూపు అందించండి' అనే నినాదంతో నేత్రదానం ఆవశ్యకతను వివరించారు. క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్‌కుమార్, జిల్లా చీఫ్ కో–ఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, ఎర్రబెల్లి సుధీర్‌రావు, సాంబమూర్తి, వెంకటేశ్వర్లు, ప్రశాంత్‌కుమార్, నరేందర్‌రెడ్డి, నరేందర్ ఉన్నారు.

మారుపేర్ల విజిలెన్స్ కేసులు క్లియర్ చేయించండి

గోదావరిఖని: సింగరేణిలో మారుపేర్లతో కొన్ని దశాబ్దాల పాటు పని చేసి మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల డిపెండెంట్‌లకు ఉద్యోగాలు ఇప్పించాలని కార్మికుల పిల్లలు కోరారు. మంగళవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు గుర్తింపు సంఘం కేంద్ర ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లిస్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. నాయకులు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

● **చోరీ కేసులో ముగ్గురి అరెస్టు**

జ్యోతినగర్: బంగారు గొలుసు చోరీ చేసిన ముగ్గురు నిందితులను ఎన్టీపీసీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లూర్దునగర్‌లో సోమవారం రాత్రి అదే కాలనీకి చెందిన ప్రతాపరెడ్డి రోడ్డుపై వెళ్తుండగా ఆటోలో వచ్చిన గోదావరిఖనికి చెందిన పాతుకూరి శ్రీనివాస్, బెజ్జంకి పృథ్వీరాజ్, రేణికుంట రవితేజ బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారు. బాధితుడు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన ఎస్సై సతీశ్ నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. స్టేషన్ కానిస్టేబుళ్లు మల్లికార్జున్, అంజి, అశోక్‌ను రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సతీశ్ అభినందించారు.

● **ఏపీఏ గనిలో కార్మికుడికి గాయాలు**

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఏపీఏ గనిలో మంగళవారం సింగరేణి కార్మికుడు కరెంట్ షాక్‌కు గురై గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే ఏపీఏ గనిలో సింగరేణి కార్మికుడు కుంట రాజేందర్ కోల్ కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం మొదటి షిఫ్టులో డ్రిల్‌తో కోల్ కట్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురయ్యాడు. సెంటినరీకాలనీ డిస్పెన్సరీలో ప్రథమ చికిత్స అందించి గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

● **పేకాటరాయుళ్ల పట్టివేత**

పెద్దపల్లిరూరల్: మండలంలోని రాఘవాపూర్ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై బసంత్‌నగర్ పోలీసులు మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.5030 నగదు, ఆరు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు బసంత్‌నగర్ ఎస్సై స్వామి పేర్కొన్నారు.

● **దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు**

గోదావరిఖని: స్థానిక ఫైవింక్లయిన్‌లోని ఓ రేషన్ షాపుపై దాడిచేసి, యంత్రాన్ని ధ్వంసం చేయడంతో పాటు డీలర్‌ను చంపుతానని బెదిరించిన శివచరణ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి రేషన్ షాప్‌వద్దకు వెళ్లి 1.5క్వింటాళ్ల సన్నరకం బియ్యం కావాలని కోరాడు.

సంక్షిప్త వార్తలు

అయితే బియ్యం తన వద్ద లేవని రేషన్‌షాపు యజమాని చెప్పడంతో సురేష్ షాప్‌లోకి చొరడి రూ.25వేల విలువచేసే యంత్రాన్ని ధ్వంసం చేయడంతో తనపై దాడిచేసి చంపుతానని బెదిరించాడని బాధితుడు రేషన్ డీలర్ సురేశ్ వాపోడయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

● **డీలర్‌పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి**

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని గోదావరిఖని విఠల్‌నగర్ రేషన్ దుకాణ డీలర్ శివరాత్రి సురేశ్‌ను విలేకరినంటూ బెదిరించి దౌర్జన్యానికి పాల్పడ్డ కొత్తపల్లి శివచరణ్‌పై చర్యలు తీసుకోవాలని డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారి వెంకటేశ్, మద్దెల నర్సయ్య కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ విషయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

● **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

మంథని సబ్‌స్టేషన్ పరిధిలో..

మంథని: మంథనిలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల దృష్ట్యా బుధవారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డివిజన్ ఇంజనీర్ ఈశ్వరప్రసాద్ తెలిపారు.

● **యువత కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవాలి**

ఎలిగేడు: రాష్ట్రంలో యువత కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్‌రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

● **ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్నెట్ పనిచేయక సేవలు నిలిచిపోయాయి. మంగళవారం ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం, ఇంటర్నెట్ పనిచేయక ఇబ్బందులు ఎదురయ్యాయని తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వెబ్‌సైట్ ఓపెన్ కాలేదని పేర్కొన్నారు.

● **అధికారుల కౌన్సెలింగ్‌తో ఇంటికి చేరిన వృద్ధురాలు**

ఫెర్టిలైజర్‌సిటీ: పెద్దపల్లి మండలం భోజన్నపేటకు చెందిన బుచ్చిమల్లును (89) కుటుంబ సభ్యులు గెంటేయడంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో డీడబ్ల్యూవో రాఫ్‌ఖాన్, రెస్పాన్స్ ఆఫీసర్ ఆఫీసర్ స్వర్ణలత రామగుండం కార్పొరేషన్ వీర్లపల్లిలోని ఈశ్వరకృప వృద్ధాశ్రమంలో జూలై 11న చేర్పించారు. మంగళవారం బుచ్చిమల్లు కూతురు, కుమారులకు డీడబ్ల్యూవో కౌన్సిలింగ్‌తో వృద్ధురాలిని ఇంటికి తీసుకెళ్లారు.

●**మహిళాశక్తి క్యాంటీన్‌కు ఆర్అండ్‌బీ షటర్లు**

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్మించిన రెండు షటర్లను కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయిస్తూ మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్‌కు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వు పత్రం అందించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ రాజమౌళి, మండల పంచాయతీ అధికారి రమేశ్, ఏఈ రాజశేఖర్, ఏపీవో రవీందర్, ఏపీఎం తులసీమాత ఉన్నారు.

● **పరిమితికి మించి ప్రయాణించొద్దు**

సుల్తానాబాద్: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణం చేయొద్దని ఎస్సై శ్రావణ్ కుమార్ సూచించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆటో స్టాండులలో మంగళవారం డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

● **మత్తు పదార్థాలపై అవగాహన**

జూలపల్లి: జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మత్తు పదార్థాలపై ఎక్సైజ్ ఎస్సై సరిత అవగాహన కల్పించారు.

● **ఆత్మహత్యల నివారణపై అవగాహన**

కాల్వశ్రీరాంపూర్: ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక జెడ్పీ హైస్కూల్లో వైద్యాధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు వస్తున్న వారు 14416 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎంపీహెచ్ఈవో వినీత్ శ్రీనివాస్, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



ముత్తారం: మండలంలోని కేశనపల్లి తెనుగువాడ ప్రధాన కూడలిలో చేతి పంపు చుట్టూ మురికి చేరింది. పెళ్లిళ్లు, పలు శుభకార్యాలకు సైతం ఈ చేతి పంపునే వాడుతారు. మురికి నీరు తొలిగింపునకు గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోకపోవడంతో ఆ నీటిని పట్టుకొని తాగుతున్నామని, దీంతో అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేందర్, కార్యదర్శి, కేశనపల్లి, ఫోన్ నం: 99496 42536

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 94403 81258

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం

రామగిరి: సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరమని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సెంటనరీకాలనీ ఎంవీటీసీలో శిక్షణ పొందిన కార్మికులకు మంగళవారం కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, పీఏ రహన్‌షరఫ్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందిస్తున్న జీఎం వెంకటేశ్వర్లు

యాజమాన్యం తీరుతోనే గుర్తింపు ఆలస్యం

గోదావరిఖని: రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తీరుతోనే గుర్తింపు పత్రం జారీ ఆలస్యమైందని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుర్తింపు హోదాలో కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు జీఎం, డైరెక్టర్, సీఅండ్ఎండీ స్థాయిలో జరిగే పీరియాడికల్ స్ట్రక్చర్, జేసీసీ సమావేశాల్లో చర్చించి ఒప్పందం చేసుకుంటామన్నారు. నాయకులు ఎంఏ గౌస్, చక్రపాణి, సిర్ర మల్లికార్జున్, రమేశ్‌గౌడ్, కెక్కెర్ల శ్రీకాంత్, నంది నరేశ్, ఊరడి అంజయ్య, పెర్క రమేశ్, మాహంకాళి ప్రసాద్ పాల్గొన్నారు.

దేశ ప్రజల విశ్వాసం పొందిన పార్టీ బీజేపీ

జ్యోతినగర్: దేశ ప్రజల విశ్వాసం పొందిన పార్టీ బీజేపీ అని జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైందవ ధర్మ పరిరక్షణకు అభ్యున్నతికి, దేశ ఔన్నత్యానికి, సార్వభౌమత్వ పరిరక్షణకు పాటుపడుతున్న పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. ఆన్‌లైన్ పద్ధతిలో సభ్యులను పార్టీలో చేర్చుకునే ప్రక్రియను కార్యకర్తలకు వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, చిరంజీవి, దబ్బెట కమలాకర్, సిలివేరి అంజి, పల్లికొండ నర్సింగ్, సప్ప నాగరాజు, తిరుపతి, సత్యనారాయణ, జూల విజయ్, నరేశ్‌తో పాటు 40 మంది మండల ప్రతినిధులు పాల్గొన్నారు. శక్తి కేంద్రాల వారీగా సభ్యత్వ ఇన్‌చార్జిలను, సహ ఇన్‌చార్జిలను ఎంపిక చేశారు.



మాట్లాడుతున్న వెంకటరమణ

మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ధర్మారం: గణేశ్ మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలను స్థానిక ఎస్సై శీలం లక్ష్మణ్‌తో పాటు ఆయన మంగళవారం విజిట్ చేశారు. సీఐ గణేశ్ నిర్వాహకులతో మాట్లాడి తగు సలహాలు సూచనలు చేశారు. అనవసరంగా డీజేలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషిచేయాలి



సుల్తానాబాద్: నివాళి అర్పిస్తున్న నాయకులు



మంథని: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ రమ



కమాన్‌పూర్‌లో..



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి తిలక్‌నగర్‌లో..

సుల్తానాబాద్/జూలపల్లి/మంథని/కమాన్‌పూర్/రామగిరి/కాల్వశ్రీరాంపూర్: చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. స్కూల్ ఇంగ్లిష్ టీచర్ నాగరాజు జన్మదినం సందర్భంగా మంగళవారం హెచ్ఎం సుజాత చేతుల మీదుగా డిక్షనరీలు అందజేశారు.

చట్టాలపై అవగాహన

పెద్దపల్లిరూరల్: మహిళల రక్షణకు అమల్లో ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జెండర్ స్పెషలిస్టు చంద్రు, స్వప్న, ఫైనాన్స్ లిటరసీ సంధ్యారాణి అన్నారు. మంగళవారం రంగంపల్లి మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా: 9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : ప్రశాంత్ - 9652397696
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899